# పెట్రోల్ బంక్ బంద్.. బ్లాక్ లో పెట్రోల్

- 167వ జాతీయ రహదారి పై విచ్చలవిడిగా ధరలు పెంచి బ్లాక్‌లో పెట్రోల్ అమ్మకం
- వాహనదారుల జేబులో చిల్లు కొడుతున్న బ్లాక్‌లో పెట్రోల్ 150 కొంటెకొనండి.. లేకుంటే వెళ్లిపోండి..
- రాత్రికి రాత్రి పెట్రోల్ అమ్మేస్తున్న పెట్రోల్ బంక్ యజమానిలు
- పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం..
- డిజిల్ కోతతో రైతులకు తప్పని తిప్పలు..
- బిఆర్ఎస్ యువనాయకుడు బి కృష్ణయ్య,గ్రామం గాధిర్యాల్
- ఫిల్టర్ వాటర్ డబల్ పెట్రోల్ తెచ్చి బ్లాక్‌లో అమ్ముతున్న దృశ్యం






**మహమ్మదాబాద్,ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** 167వ జాతీయ రహదారిపై బ్లాక్లో పెట్రోల్ రేట్లు పెంచి విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. లీటర్ పెట్రోల్ ధర 150, కొంటె కొనండి లేకుంటే వెళ్లిపోండి. అంటూబ్లాక్‌లో పెట్రోల్ అమ్ముతున్న వారితీరు. పెట్రోల్ బంక్ యజమాని లేవల్లనే పెట్రోల్ బ్లాక్ లో అమ్ముతున్నారని వాహనదారుల ఆరోపణలు. రాత్రికి రాత్రే పెట్రోల్ బంకులో పెట్రోల్ కాలి. నో స్టాక్ బోర్డు పెడుతున్నారు. పెట్రోల్ బంక్ లొ పనిచేసేవారు బండ్లో పెట్రోల్ వెయ్యకుండా డబ్బాలులలో సుమారు 20,30,లీటర్ల పైగా పోస్తున్నారు. డబ్బాలలో పెట్రోల్ పోసుకొని వచ్చి బ్లాక్లో రోజురోజుకు ధరలు పెంచి అమ్ముతున్నారు. వాహనదారులకు దొరకని పెట్రోల్ బ్లాక్లు అమ్ముతున్న వారికి ఎలా దొరుకుతుంది అని వాహనదారులు మండిపడుతున్నారు. పెట్రోల్ బంక్ యజమాని బంకులో పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకొని బయటకు డబ్బాలలో పెట్రోల్ పోయ్యకుండా.వాహనాల లోననే పెట్రోల్ పోయాలని వాహనదారులు కోరుతున్నారు. మండల వ్యాప్తంగా 3,పెట్రోల్ బంకులు ఉన్నాయి. 2,పెట్రోల్ బంకులలో నో స్టాక్.. మహమ్మదాబాద్‌లొ మంగళవారం నాడు ఒకే పెట్రోల్ బంకులో పెట్రోల్ మధ్యాహ్నం రావడంతో.ఒక్కసారిగా వాహనదారులు బంకులకు చేరుకొని.పెట్రోల్ డీజిల్ కోసం క్యూలైన్ కట్టారు.

పెట్రోల్ వాహనాలలో పోయకుండా డబ్బాలలో ఎందుకు పోస్తున్నారు. డబల్ లో పెట్రోల్ పోసుకొని వచ్చి బ్లాక్‌లో ధరలు పెంచి విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. వాహనదారులు ఎక్కడికైనా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు వరికోత కోయడం మొదలుపెట్టారు. వరికోత కోయాలంటే కోతకోసే హార్వెస్టర్‌కు డిజిల్ చాలా అవసరం. డిజిల్ లేకపోతే.. వరికోత కోయడం చాలా కష్టం. డిజిల్ కోత రైతులకు సమస్యలు వచ్చేలా ఉంది. గత ప్రభుత్వ హాయంలో షాద్నగర్ జరిగిన దిశ ఘటన.వల డబ్బాలులలో పెట్రోల్ పోసేవారు కాదు.ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో విచ్చలవిడిగా డబ్బాలలో పెట్రోల్ పోసి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. డబ్బాలలో పెట్రోల్ పోస్తున్న.బంకుల యజమానులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

# జనగణనలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనండి..

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
- జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..

**పటాన్చెరు ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్చెరులోని తన నివాసంలో స్వీయ జన గణనను ప్రారంభించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమని.. ఖచ్చితమైన వివరాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రూపొందించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించడం ద్వారా జనగణన ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు. ప్రజలు యాప్ ద్వారా స్వీయ జనగణన సైతం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు ఇళ్లకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని.. ఎటువంటి గోప్యతకు చోటు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాల జీవనస్థాయి ప్రమాణాలు, వెనుకబాటుతనం, విద్య స్థాయి, తదితర అంశాల పైన స్పష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు



అందించే ప్రతి సమాచారం పూర్తి భద్రతతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏఆర్ఓ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో.. ఈ గ్రామం ముందుంది

- బస్సు సౌకర్యం లేదు
- ఈ రోడ్డే కారణమా!






**నిజాంపేట, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** అట్టడుగున ఉన్న పల్లె గ్రామం నేడు జిల్లా వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుంది. "నో హెల్మెట్.. నో ఎంట్రీ" లాంటి కార్యక్రమాలతో పాటు ఈ గ్రామన్ని ప్రత్యేక గ్రామంగా కూడా ఎంచుకున్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. మురికి కాలువలు, సీసీ రోడ్డు వంటి పనులు ప్రారంభించారు. గ్రామం అన్నిటిలో ముందున్న రవాణా సౌకర్యంలో మాత్రం శూన్యం .. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామానికి సుమారు నాలుగేండ్ల నుండి బస్సు సౌకర్యం లేదు. ఈ గ్రామ ప్రజలు వేరొక ప్రాంతాలకు వెళ్లాలంటే.. ద్విచక్ర వాహనం ఉండాల్సిందే..లేదా! నడకే శరణ్యం అవుతుంది.

ఈ బస్సు సమస్య.. విషయాన్ని సర్పంచ్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయింది. చల్మెడ, నందగోకుల్ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం తో రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

చల్మెడ, నందగోకుల్ గ్రామాల నుండి విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం రామాయంపేట కు నిత్యం వెళ్తూ.. ఉంటారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల కాలేజీ మానేసిన విద్యార్థులు కూడా ఉన్నారని, ప్రజలు అంటున్నారు. వెంటనే దీనిపై జిల్లా అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిఎం నీ కోరగా చల్మెడ, నందగోకుల్ గ్రామం వరకు 7 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా కంకర పోసి వదిలేశారు. కాబట్టి బస్సు వెయ్యలేకపోతున్నామని చెప్తున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు, కాలేజీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి.. నాలుగేండ్లైతుంది ఇప్పటికి మా గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. వేరే ఊర్లో కి వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం అధికారులు స్పందించి బస్సులు నడపాలి.. గ్రామస్తుడు మ్యాదరి నర్సింలు

# బీఎస్పీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జిగా మిద్దె మహేష్



**రేవల్లి, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామానికి చెందిన మిద్దె మహేష్‌ను నియమించారు. రేవల్లి మండలవాసికి బుధవారం జడ్చర్ల లో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి 90% ఉన్న బహుజనులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బహుజనుల హక్కులు కాపాడేది బిఎస్పి పార్టీ మాత్రమే అని కొనియాడారు. మరి అదేవిధంగా 2010 నుండి బిఎస్పి లో పనిచేస్తున్న నాకు ఒక సామాన్య కార్యకర్త నుండి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ, అసెంబ్లీ ప్రెసిడెంట్, జిల్లా జనరల్ సెక్రెటరీ, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి బాధ్యతలు అనుభవిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇన్చార్జిగా నన్ను నియమించి నందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథనీరు

**మహమ్మదాబాద్,ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** అసలే ఎండాకాలం ఈ ఎండాకాలంలో వృధాగా పోతున్న మిషన్ భగిరథ నీళ్లు బుధవారం నాడు మండలంలోని మొక్కర్లబాద్, మమ్మదబాద్, మార్గమధ్యలో మిషన్ భగిరథ నీరు వృధాగా పోతున్నాయి. మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రతి ఒక్కరికి నీరు చాలా ముఖ్యం ఇంతటి ఎండల్లో మిషన్ భగిరథ నీళ్లు వృధాగా పోవడం చాలా చూసేవారు ఆశ్చర్యపోతున్నారు. భగిరథ ఏఈ, సంతోష్‌ని జనంసాక్షి పత్రిక వివరణ కోరగా. ఎండాకాలంలో మిషన్ భగిరథ నీళ్లు వృధాపోనివ్వము.వెంటనే నీళ్లు వృధాకాకుండా చేస్తామన్నారు.

# రాష్ట్రస్థాయి పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలలో 4వ తరగతిలో ప్రవేశం పొందుటకు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడ అంశాలలో మార్చి 31న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభ చాటి, రాష్ట్రస్థాయి ఎంపికలకు ఎంపికైన 8 మంది బాలబాలికలు ఎంపికైనట్లు కోచ్ బి.గోపాలం తెలిపారు. ఈ నెల 20 నుండి 29 వరకు 10 రోజులపాటు క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చినట్లు బి.గోపాలం తెలిపారు. ఈనెల 30, మే 1 న మేడ్చల్ జిల్లా హకీంపేట క్రీడా పాఠశాలలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో పాల్గొనుటకు తరలి వెళ్లినట్లు బి.గోపాలం తెలిపారు.

# యశోధమ్మకు నివాళులర్పించిన జర్నలిస్టులు



**వనపర్తి రూరల్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** వనపర్తి మండలం కడికుంట్ల గ్రామానికి చెందిన సి యు డబ్ల్యు జే( ఐ జే యు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాతృమూర్తి యశోధమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకున్న, టీ యూడబ్ల్యు జే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు డి మాధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి,కొంతం ప్రశాంత్, సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర హౌస్ సైడ్ స్ కో కన్వీనర్ శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వెంకట్ గౌడ్, బొండుపల్లి లక్ష్మణ్, రాజేందర్, 10 టీవీ రవికాంత్, వేణుగోపాల్ నరేష్ వివిధ మండలాల రిపోర్టర్లు,పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి, అంత్యక్రియలో పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది

**- రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్. వాకిటి శ్రీహరి**
**- రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి**





**మక్తల్, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** గ్రామాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ మండలంలోని గోలపల్లి నుండి మంతన్ గోడ్ రోడ్డుకు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నూతన వంతెన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో మక్తల్‌ను ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. రోడ్లు పెద్దగా ఉంటేనే గ్రామాలకు గౌరవం పెరుగుతుందన్నారు. రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతే వారికి ఇండ్లుమంజూరు చేస్తామని హామీనిచ్చారు. మీ సహకారం ఉంటే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని మంత్రి సూచించారు. గ్రామాల్లో రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాలు, రాష్ట్రాలు తద్వారా దేశం బాగుపడుతుందని అన్నారు. మక్తల్‌ను ఈ రెండున్నర ఏళ్లలో చాలా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాలను బాగు చేసుకున్నప్పుడే మనం తెలివిమంతులము అవుతామని అన్నారు. మక్తల్ కు 220కేవీ సబ్‌స్టేషన్‌ను త్వరలోనే తీసుకొస్తామని ఆయన వెల్లడించారు. మక్తల్ లో రోడ్డు విస్తరణకు అడ్డమైతే నా ఇల్లు కూల్చమని ఆదేశించానని గుర్తు మంత్రి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు గోలపల్లి గ్రామ సర్పంచ్ సూర్యకుమార్, మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్,మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో 97.46% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానంలో నిలిచిన వనపర్తి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**
**- ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక దృష్టి, విద్యా రంగంపై తీసుకున్న కృషి ఫలితంగా వనపర్తి జిల్లా ఎస్ఎస్సి ఫలితాల్లో మెరుగైన స్థానం సాధించిందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఎస్ఎస్సి ఫలితాల విడుదల నేపథ్యంలో వనపర్తి జిల్లా 97.46% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో అధికారులు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ను తన చాంబర్లో కలిశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఎస్ఎస్‌సి (ఎస్ ఎస్ సి) ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 97.46 శాతం ఉత్తీర్ణతతో 19వ స్థానాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 7210 విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 7027 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక దృష్టి, విద్యా రంగంపై తీసుకున్న కృషి ఫలితంగా ఈ మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పేర్కొన్నారు. గతేడాది ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 29వ స్థానంలో ఉన్న వనపర్తి జిల్లా ఈసారి 10 స్థానాలు మెరుగుపడడం విద్యాశాఖ కృషికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖిమ్యా నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారులను, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) అబ్దుల్మ ఘని, సంబంధిత సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యాశాఖ సిబ్బంది సమిష్టి కృషితో జిల్లా మంచి స్థానం సాధించిందని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈసారి ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడిన విషయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## రేవల్లి మండల టాపర్లుగా తల్లునూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**రేవల్లి, ఏప్రిల్ 29(జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్లునూర్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గ్రామానికి చెందిన మధుగని భరత్ పదవ తరగతి ఫలితాలలో 462 మార్కులు సాధించి రేవల్లి మండలలోనే మొదటి ర్యాంక్ సాధించారు. గ్రామానికి చెందిన కాళ్ళ పావని 460 మార్కులు సాధించి మండల రెండవ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా తల్లునూరు పాఠశాలలోని విద్యార్థులు మండల టాపర్లుగా మార్కులు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**అచ్చంపేట ఏప్రిల్ 29(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన ఎద్మ లక్కీయాదవ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 26వ తేదీన అచ్చంపేట పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ పోటీలలో లక్కీ యాదవ్ 300 మీటర్ల పరుగపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారిణి వచ్చే నెల 17వ తేదీన మేడ్చల్ జిల్లా,కొల్లూరు లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నట్లు తల్లిదండ్రులు ఎద్మ శ్రీను యాదవ్, సరిత తెలిపారు. క్రీడాకారిణి ప్రస్తుతం అమ్రాబాద్ ప్రోగ్రెసివ్ పాఠశాలలో విద్య నభ్యసిస్తుందని అన్నారు. క్రీడాకారిణి గెలుపు పట్ల గ్రామస్తులు,కుటుంబ సభ్యులు,సీనియర్ క్రీడాకారులు,ప్రిన్సిపల్ అంబికా, ఉపాధ్యాయులు, స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పది ఫలితాల్లో కృష్ణ మండల విద్యార్థుల ప్రభంజనం

**- జిల్లాలోనే అగ్రస్థానం**
**- ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ**







**కృష్ణ, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లాలోనే కృష్ణ మండల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి అగ్రస్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారు. మండల వ్యాప్తంగా మొత్తం 315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 313 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 99.36 శాతం అత్యున్నతమైన ఫలితాలను నమోదు చేశారు. ఈ చారిత్రాత్మక విజయం పట్ల మండల విద్యాధికారి నిజాముద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణ మండలం, జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాల్, కృష్ణ, కేజీబీవీ కృష్ణ, పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయని అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విజయానికి కారణమైన పటిష్టమైన ప్రణాళిక విద్యా సంవత్సరం ఆరంభం నుండే రూపొందించుకున్న విద్యా ప్రణాళిక ఉత్తమ ఫలితాలకు పునాది వేశాయని అన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిర్వహించిన స్పెషల్ క్లాసులు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి అని తెలిపారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి, క్రమశిక్షణతో కూడిన బోధన ఈ ఫలితాల్లో కీలకపాత్ర వహించిందని కొనియాడారు. మన మండలం పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టిన ప్రతి విద్యార్థికి, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో కృష్ణ మండలాన్ని విద్యారంగంలో ఆదర్శంగా నిలపాలని కోరారు.

## గద్వాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల - 1 పాఠశాలకు 100 శాతం ఫలితాలు

**- ప్రిన్సిపాల్ భవాని**

**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 29 (జనంసాక్షి);** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలు-1, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, విద్యా సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ భవాని ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థులందరూ ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని, వీరిలో వి. సింధుజ 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినిగా నిలిచిందని తెలిపారు. విద్యార్థుల అద్భుత ప్రదర్శనపై ప్రిన్సిపల్ ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి కారణమైన బోధన, బోధనేతర సిబ్బందికి వారి కృషి, నిబద్ధత, మార్గదర్శకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అక్బర్ పాషా ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. మరింత బలపరుస్తుందని తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న ధీరామల్లు యాదవ్

**- అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి తనవంతుగా ఆర్థిక సహాయం**



**వనపర్తి ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామపంచాయతీ చెందిన మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ వంగూరి నరేష్ వాళ్ల భార్య రక్తహీనతతో బాధపడుతున్న విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దండే ధీర మల్లు యాదవ్ మానవత దృక్పథంతో తన వంతు 8ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్లు వీరే





**కృష్ణ, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** కృష్ణ మండలంలో పదో తరగతిలో ఇద్దరు విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. కృష్ణ మండలం హిందుపూర్ శివారులోని కేజీబివి పాఠశాల విద్యార్థిని కే.కీర్తి ఐనాపూర్ 557 మార్కులతో ,గుడేబల్లూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి శ్రావణి 552 మార్కులతో టాపర్లుగా నిలిచారు. వీరిని మండల విద్యాధికారి నిజామోద్దిన్, ఎచ్ ఎం లు, కెజిబివి శాలిని, ఉపాధ్యాయులు, స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, బంధు మిత్రులు, స్నేహితులు, విద్యార్థులకు, అభినందనలు తెలిపారు.

## పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

**ఇటిక్యాల, ఏప్రిల్ 29(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఇటిక్యాల మండలంలోని ఆరు జడ్పీహెచ్ఎస్, గురుకుల పాఠశాలలు ఉండగా అందులో ఇటిక్యాల, మునగాల జడ్పిహెచ్ఎస్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించగా చాగాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 95.23 శాతం, ఉదండాపురం జడ్పీహెచ్ఎస్లో 85.71 శాతం, సాతర్ల జడ్పీహెచ్ఎస్ లో 94.28 శాతం, వావిలాల జడ్పీహెచ్ఎస్‌లో 95.85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

# పదవ ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం





**మల్దకల్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)** : మండలంలోనిపదవ తరగతి ఫలితాలలో మల్దకల్ మండలం లోని అమరవాయి 100 శాతం, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 97%, పాలవాయి 96% సాధించాయి. తెలుగు మీడియం విభాగంలో మల్దకల్ ఉన్నత పాఠశాలకి చెందిన అడ్డాకుల గ్రేసీ 546 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది.బిజ్వరం పాఠశాలకి చెందిన అరుణ 539 మార్కులతో ద్వితీయ స్థానం, మల్దకల్, మద్దెలబండ పాఠశాలలకు చెందిన కె.మం జుల, సంగీతలు 529 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ మీడియం విభా గంలో బిజ్వరం పాఠశాలకి చెందిన వెన్నెల 505,మల్దకల్ ఉన్నత పాఠశాలకు చెందిన నూతన 498,శ్వేత 491 మార్కులతో మొదటి మూడు స్థానలలో నిలిచారు. తాటికుంట 85%, బిజ్వారం 80.33%, కుర్తి రావుల చెరువు 82. 35%, విఠలాపురం 93.94%, ఎల్కూరు 82 శాతం, కేజీబీవీ మల్దకల్ 93. 48% మద్దెలబండ 72.73%, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయు లకు , ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి జి సురేష్ అభినందనలు తెలిపారు.

# పదిలో సత్తా చాటిన ఖిల్లా విద్యార్థులు

**- విద్యార్థులకు అభినందనలు తెలిపిన మండల విద్యాధికారి జయశంకర్**




**ఖిల్లా ఘనపురం, 29, ఏప్రిల్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం పదిలో మండల స్థాయి లో సత్తా చాటిన ఖిల్లా విద్యార్థులు వివరాలకు వెళితే బుధవారం 10 ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా అందులో ఘనపురం మండల పరిధిలోని వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండల స్థాయి మొదటి స్థానంలో కే.హరిహరన్ 543 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడి మాడ, కాగా మండల ద్వితీయ స్థానంలో సి. మానస 542 మోడల్ స్కూల్ డీకే తండా నిలిచారు, తృతీయ స్థానంలో నందకిషోర్ 539 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోలిపూర్, కాగా వివిధ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రాఘవేంద్ర 535 జిల్లా పరిషత్ పాఠశాల మామిడి మాడ, సత్య 533 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల అప్పారెడ్డిపల్లి ఉత్తీర్ణులు ఆయన విద్యార్థులందరికీ ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని ఆశిస్తున్నామని అదేవిధం గా మొదటి స్థానంలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మండల విద్యాధికారి జయశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# కే.టి. దొడ్డి మండలంలో పదో తరగతి ఫలితాల జోరు

**- మండల వ్యాప్తంగా 95 శాతం ఉత్తీర్ణత**

**- ఐదు పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు**

**- గత ఏడాది కంటే 22 శాతం వృద్ధి**




**కే.టి. దొడ్డి, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** ఈరోజు విడుదలైన పదో తరగతి ఫలితాలలో కే.టి. దొడ్డి మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మండల వ్యాప్తంగా విద్యార్థులు మార్కుల హావ కొనసాగించి ఉత్త మ ఫలితాలను సాధించారు. మండలంలో మొత్తం 347 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 331 మంది ఉత్తీర్ణత సాధించారు. దీనితో మండల మొత్తం ఉత్తీ ర్ణత శాతం 95శాతానికి చేరుకుంది. గత ఏడాది ఫలితాలతో పోలిస్తే ఈసారి 22 శా తం అదనంగా ఉత్తీర్ణత సాధించడం విశేషం. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మండలంలోని కుచినెర్ల, కొండాపురం, కేజీ బీవీ (KGBV) పాఠశాలలు వందకు వంద శాతం ఫలితాలను సాధించి మండలంలోనే అగ్రగామిగా నిలిచాయి. కుచినెర్ల23 మందికి 23 మంది పాస్ (100%) కొండాపురం 38 మందికి 38 మంది పాస్ (100%) మహాత్మ జ్యోతి పూలే40 మందికి 40 మంది పాస్ (100%) ఇతర పాఠశాలల ఫలితాలు పాతపాలం 97 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 94 మంది పాసై 97 శాతం ఉత్తీ ర్ణత సాధించారు. నందిన్నె 111 మందికి గాను 106 మంది పాసై 95 శాతం ఫలితా లు సాధించారు. చింతలకుంట 48 మందిలో 45 మంది పాసై 94 శాతం ఉత్తీర్ణత సాధిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థుల విజ యానికి సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి (DEO) గారికి, కార్యాలయ సిబ్బం దికి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సబ్జెక్టు ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే విద్యా సంవత్స రంలో మండలంలోని అన్ని పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేస్తా మని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో జాబ్ మేళా

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 29 (జనంసాక్షి);** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో జోగులాంబ గద్వాల జిల్లా యువతతో పాటు మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం,యువజన మరియు క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన, క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయ బడతాయన్నారు. అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనా లని కలెక్టర్ పేర్కొన్నారు.

# పదోవ ఫలితాల్లో గాధిర్యాల్ విద్యార్థి ప్రతిభ




**మహ్మదాబాద్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన. నీరటి గౌతమ్ పదోవ తరగతి ప్రవేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదువుతూ. పదవ తరగతిలో అధిక మార్కులు సాధించాడు.బుధవారం నాడు పదవ తరగతి ఫలితాలు విడుదల అయ్యాయి. అ ఫలితాలలో నీరటి గౌతమ్ 536 మార్కులు సాధించాడు. అధిక మార్కులు సాధించిన గౌతమ్,క్రమశిక్షణతో చదువుకొని చదువులో విద్యారంగంలో ముందు ఉండి మరి ఎన్నో విజయాలు సాధించి.తమ గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తోటి విద్యార్థులు గ్రామస్తులు గౌతమ్‌ను అభినందించారు.

# పది ఫలితాల్లో మోడల్ పాఠశాల ప్రభంజనం



**పెబ్బేర్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)** : తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్‌లో బుధవారం ప్రకటిం చిన 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో జిల్లా స్థాయి లో రికార్డ్ సృష్టించారు. ఈ సంవత్సరం 96 మంది విద్యా ర్థులు 10వ తరగతి పరీక్షల్లో రాయగా 96 మంది ఉత్తీర్ణుల య్యారు. పూరు హర్షిత 577 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్‌ను సాధించారు. 14 మంది విద్యార్థులు 500పైగా మార్కులను సాధించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ ఫలితాలను సాధించ డానికి సహక రించిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంతకుముందు కంటే ఈసారి మంచి రిజల్ట్ సాధించామని స్కూల్లో ప్రధానోపాధ్యా యులు తెలియజేశారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 29 (జనంసాక్షి);** గద్వాల పట్టణం లోని కెఎస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం డిపిఆర్ఓ కార్యాల యంలో పనిచేస్తున్న రోహిత్ అన్న నవీన్ పర్నికల వివాహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సుభాన్, భాస్కర్, సీనియర్ పాత్రికేయులు ముకుందరావు, పెద్ద ఇస్మాయిల్, విజయ్, డిపిఆర్ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్ నగర్ కరెస్పాండంట్ ఏప్రిల్ 29 (జనంసాక్షి):** వచ్చే మే నెలలో ఎండలు తీవ్రరూపం దాల్చనున్న నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కావలసిన అన్ని ముందస్తు చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు గ్రామపంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయిలో తరచూ సమావేశంలు నిర్వహించి నీటి సరఫరా సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎండాకాలంలో తాగునీటి కొరతతో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పర్యవేక్షించి నిరంతర సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఉన్నప్పటికీ, టెయిల్ ఎండ్ గ్రామాలు, ఎత్తైన ప్రాంతాల్లోని తండాలు/హాబిటేషన్లలో నీటి కొరత ఉందని గుర్తించిన కలెక్టర్, అటువంటి ప్రాంతాలను గుర్తించి అవసరమైతే కొత్త బోర్లు తవ్వడం, పనిచేయని బోర్లను మరమ్మతు చేయడం, ఫ్లషింగ్ చేయడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. నీటి వనరులు లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని, గత సంవత్సరం నీటి సమస్యలు ఎదుర్కొన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్త బోర్ల అనుమతులు కేవలం అత్యవసర మరియు నీటి అవకాశమున్న ప్రాంతాలకు మాత్రమే ఇవ్వబడతాయని తెలిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు. సమావేశంలో అన్ని మండల ప్రత్యేక అధికారులు హాజరయ్యారా అని కలెక్టర్ ప్రశ్నించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలను ప్రత్యక్షంగా సందర్శించి, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎం.పి.డి.ఓ లతో ఎం.పి.ఓలతో, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి, వేసవిలో నీటి కొరత ఎదుర్కొనే తండాలు, హాబిటేషన్లను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా కొనసాగేందుకు సమగ్ర ప్రణాళికతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్. పి. సి.ఈ.ఓ ఇన్చార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ జయా బాయి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మే 1న శిల్పారామంలో మెగా జాబ్ మేళా

**- 10,000 మంది నిరుద్యోగ యువత పాల్గొనే అవకాశం**



**మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 29 (జనంసాక్షి):** మెగా జాబ్ మేళాలో పాల్గొననున్న రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు,రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెగా జాబ్ మేళా మే 1వ తేదీన మహబూబ్‌నగర్ పట్టణం పెద్ద చెరువు సమీపంలోని శిల్పారామంలో నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శిల్పారామంలో నిర్వహించనున్న జాబ్ మేళా స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1న నిర్వహించబోయే జాబ్ మేళా, తెలంగాణలోనే తొలి మెగా జాబ్ మేళా అని అన్నారు. హైదరాబాద్ నుండి సుమారు 80 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొననున్నాయని, అలాగే జిల్లా లో స్థానికంగా ఉన్న 35 కంపెనీలు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయి అన్నారు. వీరికొరకు దాదాపు 120 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు అదనపు కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10,000 మంది నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. జాబ్ మేళా ఏర్పాట్లపై మున్సిపల్, యువజన సంక్షేమ క్రీడలు, పంచాయతీ శాఖ, విద్య, వైద్య, గ్రామీణాభృద్ధి, మెప్మ, ఉపాధి కల్పన అధికారులకు జాబ్ మేళా ఏర్పాట్లకు సంబంధించి చేవలసిన పనులు, కార్యక్రమాలపై సూచనలు జారీ చేశారు. మున్సిపల్, యువజన సంక్షేమ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని జాబ్ మేళా కు కావలసిన బ్యానర్లు, ఏర్పాట్లను చూసుకోవాలని అన్నారు. టెంట్లు, కుర్చీలు, టేబుళ్లు, త్రాగు నీటి వసతి, మరుగుదొడ్లు, వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే స్టేజీ ఏర్పాటు, స్టాల్ లలో కావలసిన ఏర్పాట్లను రెవెన్యూ మరియు జిల్లా విద్యా శాఖ అధికారులు చూసుకోవాలని అన్నారు. ఈ మేళాలో సుమారు 100 నుండి 120 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ 120 మంది పంచాయతీ కార్యదర్శులను, ఇతర సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థుల నమోదు ప్రక్రియను వీరి సహకారంతో వేగవంతం చేయాలని సూచించారు. జాబ్ మేళాలో మొత్తం 30 కౌంటర్ల ద్వారా రిజిస్ట్రేషన్లను నిర్వహిస్తారని తెలిపారు . రిజిస్ట్రేషన్ నమోదు అనంతరం అభ్యర్థులను హాల్‌లో కూర్చోబెట్టి, ప్రారంభోత్సవం తర్వాత వివిధ కంపెనీల స్టాళ్ల వద్ద ఇంటర్వ్యూలకు అనుమతిస్తారు తెలిపారు. ఇంటర్వ్యూ అనంతరం ఎంపికైన అభ్యర్థులకు అక్కడే నియామక పత్రం అందచేస్తారని అన్నారు. మున్సిపల్ శాఖతో పాటు యువజన, క్రీడల శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, NIC, పోలీస్, MEPMA, DRDA, పరిశ్రమల శాఖ, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ వారు జాబ్ మేళా సందర్భంగా రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు, శిల్పారామం వైపు వెళ్లే రహదారులపై ట్రాఫిక్ నియంత్రణకు తగిన సిబ్బందిని నియమించాలని సూచించారు. NIC అధికారులను సరైన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, వైద్య శాఖను మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం యాదయ్య,జిల్లా యువజన, క్రీడల అధికారి రాజ శేఖర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా.కె.కృష్ణ,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**- తహసీల్దార్ నర్సింగ్ రావు**

**జడ్చర్ల, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను మండలంలోని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని బుధవారం జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్ రావు కోరారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు. 2002 నాటికే ఓటు హక్కు కలిగి ఉండి, ప్రస్తుతం ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను తప్పనిసరిగా మ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 2002 సంవత్సరం తర్వాత ఓటుహక్కు పొందిన వారు తమ తల్లిదండ్రుల వివరాలతో ఓటును అనుసంధానం చేసుకోవాలని, అలాగే సంతానం వివరాలను కూడా ప్రస్తుత జాబితాతో మ్యాపింగ్ చేయించాలని తహసీల్దార్ పేర్కొన్నారు. ఓటర్లు తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారులను కలిసి గతంలో ఓటు వేసిన కేంద్రం మరియు 2002 నాటి ఇంటి నంబర్ వివరాలను అందజేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ మ్యాపింగ్ ద్వారా ఓటరు జాబితాలో పారదర్శకత పెరుగుతుందని, ఏవైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

## సరదాగా ఈతకోసం వెళ్లి వ్యక్తి మృతి



**మహమ్మదాబాద్,ఏప్రిల్ 29 (జనంసాక్షి):** ఎండలు కొడుతున్న నేపథ్యంలో సరదాగా ఈత కోసం వెళ్లి ఓ వ్యక్తి బావిలోపడి మృతి చెందిన ఘటన. మహమ్మదాబాద్ లో బుధవారం నాడు చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన,కొంతమంది యువకులు మహ్మదాబాద్ లో ఉన్న ఓ బావిదగ్గరికి ఈతకోసం వెళ్లారు.సరదాగా అందరూ బావిలో ఈత పడతా ఉంటే.అందులో ఓ వ్యక్తి కనిపించకపోయాడు.తీరాచూస్తే ఈతపడుతుండగా బావిలోన ఉన్న రాళ్లుతగిలి తలకు కన్నుకు గాయాలై అక్కడి కక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- మండల టాపర్‌గా నౌషిన్**

**- అభినందించిన మండల విద్యాధికారి అబ్దుల్ రహీం**



**ఊరుకొండ ఏప్రిల్ 29,(జనంసాక్షి) ;** మండల పరిధిలో బుధవారం 10వ తరగతి ఫలితాల్లో బీసీ గురుకుల బాలికల విద్యార్థినిలు, కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు, ఎం జె పి విద్యార్థులు, ఊరుకొండపేట్, మాదారం ఉన్నత పాఠశాల విద్యార్థులు,ప్రధాన చార్యుల ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షల్లో జై కేతనం ఎగిరేశారు. 'రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల నుంచి వచ్చి నా.. అక్షరాల సాక్షిగా సాగి, గెలిచి నిటారుగా నిలబడి చూపించింద్రు తమ రి ప్రతాపం శభాష్ అనే విధంగా, సార్లు చెప్పిన పాఠాలను మనసుని పెట్టి,రాత్రింబవళ్లు కష్టపడి, ఇవాళ మండలం మొత్తానికి 'ఫస్ట్' అనిపించు కోవడం మామూలు విషయం కాదు,వీరి పట్టుదల ముందు పర్వతాలైన తలవంచాల్సిందే!

## పదవ తరగతి ఫలితాల్లో కాకతీయ మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా

**- దేవరకద్ర మండల టాపర్ సుమయ్య**



**దేవరకద్ర ఏప్రిల్ 29 (జనంసాక్షి):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో దేవరకద్ర మండలంలోని అత్యధిక మార్కు సాధించి మండల టాపరుగా నిలిచింది. 600 మార్కులు గాను 568 మార్కులతో సుమయ్య మండలంలోని మొదటి స్థానాన్ని సాధించింది. 500 కు పైగా 21 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు. అలాగే 100% ఫలితాలు సాధించినట్లు యాజమాన్యం ప్రకటించింది. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సుమయ ను పాఠశాల కరస్పాండెంట్ రాయిరెడ్డి, ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ..

**మహమ్మదాబాద్,ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు ఎంఈఓ అభివందనాలు.బుధవారం నాడు విడుదలైన పదోవ తరగతి ఫలితాల్లో మహ్మదాబాద్ మండలని,నంచర్ల జడ్.పి.హెచ్.ఎస్.స్కూల్లో టాపర్‌గా వచ్చిన విద్యార్థులు(నవనీత కావేరి, 534, బోయ ప్రవని 529,రాజా రామ్ ప్రసాద్524,బంటు భవిత 522,జె శివరాణి,516,జువరియా టారన్నుమ్,508,కుమ్మరి అర్చన 506)కె అనిత 520,సి వైష్ణవి517ఎం చందన 504,విద్యార్థులు స్కూల్ టాపర్ గా నిలిచారు.మండలంలోని పదోతరగతి పాసైన ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అభినందించారు.ఈసందర్భంగా,విద్య అధికారి ఎంఈఓ రాజ నాయక్ మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థుకు పదవ తరగతి మొదటి మెట్టు లాంటిది.విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే.గొప్ప గొప్ప ఫలితాలు మరెన్నో విజయాలు సాధించవచ్చుఅని ఎంఈఓ రాజు నాయక్ అన్నారు.పదవ తరగతిలో సత్తా చాటిన.విద్యార్థులకు.మండల విద్యఅధికారి ఎంఈఓ,రాజునాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



**రాజాపూర్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ల్లో చదివిన విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే మేలు అనేవిధంగా రాజాపూర్ మండల విద్యార్థులు నిరూపించారు. రాజాపూర్ మండల కేంద్రంలో ని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ప్రేక్ష 551మార్కులతో మండల్ టాపర్ గా నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రవంతి 549 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పదోతరగతి ఫలితాల్లో 100% పాస్ అయిన పాఠశాలల్లో రంగారెడ్డిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షిత 535 మార్కులు సాధించింది.

## 10 ఫలితాలలో తెలకపల్లి మండల విద్యార్థుల ప్రభంజనం

**- ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి**

**- మండల టాపర్స్ రూపేష్ 581, శ్రీవాణి 577, రుత్విందర్ 576, జ్ఞానేశ్వర్ 574**



**తెలకపల్లి, ఏప్రిల్ 29, (జనంసాక్షి):** పదవ తరగతి ఫలితాలలో మండల విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించి విజయ దుందుభి మ్రోగించినట్లు మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలంలో మొత్తం 833 మంది విద్యార్థులకు గాను 831 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 99.5%, ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 593 విద్య మంది విద్యార్థులకు గాను 592 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 99.81 శాతం ఇందులో తెలకపల్లి, గౌరెడ్డిపల్లి, కార్వంగ, పెద్దపల్లి ,పెద్దూరు, లక్నారం , గడ్డంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మహాత్మా జ్యోతిబాయ్ పాఠశాలకు చెందిన రుత్విందర్576, జ్ఞానేశ్వర్ 574 మార్కులతో మండలంలో మొదట ద్వితీయ స్థానాన్ని సాధించగా మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్వాతి 571 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించినట్లు వారు తెలిపారు.

అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల నుండి 240 మంది విద్యార్థులు హాజరవగా 240 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఇందులో మండల కేంద్రానికి చెందిన కేకే రెడ్డి పాఠశాల విద్యార్థి జి రూపేష్ 581 మార్కులతో మొదటి స్థానం సాధించగా శాంతినికేతన్ విద్యాలయం నుండి శ్రీవాణి 577 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు వారు తెలిపారు.

# జోగులాంబ జిల్లాలో 93.93 శాతం ఉత్తీర్ణత

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 29 (జనంసాక్షి); పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 93.93% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 29వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 8037 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో బాలురు 3,548 మంది, బాలికలు 4001 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బాలికలు 95.49 శాతం, బాలురు 92.23%తో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాలను అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్లో ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఉత్తీర్ణత సాధించిన జిల్లా విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే మందంజలో ఉండేలా సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు.

# అమరహే కామ్రేడ్ బెల్లి లలిత

**- ప్రజా సంఘాల నేతలు**



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 29 (జనంసాక్షి); అమర్ హై కామ్రేడ్ బెల్లి లలిత ప్రజల్లో తన పాటను తూటాలాగా చేసి ఆంధ్ర పాలకుల గుండెల్లో నిధులు అయిన పెల్లి లలితక్క కు జోహార్లు అంటూ బుధవారము జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళు మాట్లాడుతూ గుట్కాపాట ద్వారా పాఠకులకు మేలుకొలిపి ప్రజా సమస్యలను ఉద్యమం ద్వారా ప్రజలకు తెలియజేసిన ఘనత లలితక్క కే దక్కుతుందనీ, తెలంగాణ కళా సమితి కన్వీనర్ గా తెలంగాణ జిల్లాల్లో తిరిగి పాటల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంటే ఆంధ్ర పాలకులు జీర్ణించుకోలేక ఆమెను నయీమ్ రూపంలో హత్య చేయించారనీ,ఆమెను 17 ముక్కలుగా నరికి వివిధ చోట్ల పారవేయడం జరిగిందనీ, ఆంధ్రా పాలకులు ఉద్యమాన్ని చూడలేక మహిళ అని కనికరం లేకుండా ఆమె ప్రాణం బలి తీసుకు న్నారనీ,ఆకుల భూమయ్య, కనకాచారి, పులిమామిడి మద్దిలేటి లాంటి వారి ప్రాణాలను కూడా ఆంధ్ర పాలకులు బలి తీసుకోవడం జరిగిందనీ, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కూడా అక్రమ అరెస్టులు ఉపా కేసులు కొనసాగుతూనే ఉన్నాయనీ, పాలకులు మారిన పరిస్థితి అలాగే కొనసాగుతున్నదనీ, ఈ పరిస్థితి మారాలంటే సమస్యలపై మనం పోరాటం చేయాలని, బెల్లి లలిత జయంతి సందర్భంగా ఉద్యమాభినందనలు తెలియజేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం సుభాన్, మహాదేవ్,టిఆర్ఎస్ రాజు, బహుజన రాజ్యసమితి వాల్మీకి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన

మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 29, (జనంసాక్షి) : మెదక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీఐ మహేష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు జరిగింది. అపరిచిత లింకులు క్లిక్ చేయవద్దని, అనధికారిక యాప్లను వాడకూడదని సీఐ విద్యార్థులకు సూచించారు. మోసపోతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. సైబర్ భద్రత పట్ల అవగాహన పెంచుకుని సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు.




# సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్లాలి

**- కంపెనీలు సకాలంలో డబ్బులు చెల్లించకంటే తగు చర్యలు తీసుకుంటాం**

**- ఎరువులు, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తుండాలి**

**- టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 29 (జనంసాక్షి); జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ఎంతో ప్రసిద్ధి చెందిందని, సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడీఓసి సమావేశపు మందిరంలో బుధవారం టాస్క్ ఫోర్స్, సీడ్ కాటన్‌పై సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు కంపెనీలు కొన్ని నెలలుగా బకాయిలను చెల్లించకపోవడంతో అటు ఆర్గనైజర్లు, ఇటు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సీడ్ కంపెనీలు ఎలాంటి ఆలస్యం లేకుండా పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని, లేదంటే యాజమాన్యాలకు షోకాజు నోటీసులు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే కంపెనీలు నిర్ణీత గడువులోనే విత్తనాల సర్టిఫైడ్ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు, ఆర్గనైజర్లు, కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందాలు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలలో చెల్లింపుల గడువులు, బాధ్యతలు, గడువులోపు డబ్బులు చెల్లించుకుంటే జరిమానాలు, తదితర అంశాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. ఒప్పందం లేకుండా విత్తన కొనుగోలు లేదా ఉత్పత్తి కార్యకలాపాలు అనుమతించబోమని తెలిపారు. సీడ్ కంపెనీలు రైతులకు తగిన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకాలు అందించడం లేదని గుర్తించామని, ఇకనైనా క్షేత్రస్థాయి సందర్శనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతుల విత్తన పత్తి పంటల ఉత్పత్తి నాణ్యత పెరగడానికి ఇది కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో వేలాది మంది రైతులు సీడ్ ఉత్పత్తికి ప్రతి ఏటా పెద్ద ఎత్తున విత్తన పత్తి పంటను సాగు చేస్తున్నారని, కంపెనీలు ఆర్గనైజర్లతో సమన్వయం లేకపోతే మొత్తం వ్యవస్థ దెబ్బతింటుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టాస్క్ ఫోర్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని ఎరువులు, విత్తనాల దుకాణాలలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తరచు తనిఖీలు చేయాలన్నారు. ఆయా దుకాణాల వద్ద యజమానులు విధిగా స్టాక్ వివరాలు, ధరల పట్టిక, తదితర ప్రదర్శించడమే కాక ఇతర రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. అనుమతులు ఉన్న కంపెనీల ప్యాకెట్లు కాకుండా విడిగా ఎవరైనా విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేయాలని, ఫెయిల్ అయిన విత్తనాలను విడిగా ఉంచాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఇతర అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటే రైతుల తరపున పోరాటం చేస్తాం

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



కొల్చారం, ఏప్రిల్, (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతుల పరిస్థితి అకమ్య గోచరంగా తయారైందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఘన్పూర్ ఆనకట్టకు నీటి విడుదల కోసం 25 రోజుల పోరాటం తర్వాత నీటి విడుదల జరిగిందని ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని అయినప్పటికీ అన్ని బ్యాగులు లేవు, హమాలీలు అందుబాటులో లేరు రైతుల పరిస్థితి భిన్నంగా తయారైందని అన్నారు. అధికారులు సకాలంలో స్పందించి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తూకం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలుతో పాటు సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటే రైతుల తరపున పోరాటం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగంపేట సర్పంచ్ అరికె స్వర్ణలత విజయకుమార్, ఉపసర్పంచ్ చిట్కుల సురేష్, కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు , పైతర సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి, కొల్చారం మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ దయాకర్ గౌడ్

కొల్చారం, ఏప్రిల్ 29,(జనంసాక్షి): కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రొక్యూర్మెంట్ సెంటర్ ను పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు సెంటర్లోనే రైతు తన ధాన్యాన్ని అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండు నాని, పి సి ఎస్ సీఈవో కృష్ణ, ఏ ఈ ఓ నిరోషా, వార్డు మెంబర్లు నాయకోటి మహిపాల్, గొల్ల ఎగొండ, గుట్ట శ్రీనివాస్, చిట్యాల యాదయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కడవేరుగు గ్రామానికి దేవి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలి

**- భక్తి వాతావరణంలో ఘనంగా విజయదుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవం**

**- ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



చేర్యాల ఏప్రిల్ 29 (జనంసాక్షి): చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో శ్రీ విజయ దుర్గాదేవి సహిత నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తు లతో కలిసి దేవి ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. విజయ దుర్గాదేవి ఆశీస్సులతో కడవేరుగు గ్రామం అన్ని రంగా ల్లో అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటిలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలకు సుఖశాంతులు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ గుప్తా, గ్రామపంచాయతీ పాలకవర్గం, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హరిదస్పూర్ గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

**- టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**




**కొండాపూర్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామంలో పిజెటీఎస్ఏయూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత, పంటల మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, ఎరువుల యాజమాన్యం, సాగునీటి నిర్వహణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ,సేంద్రియ వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మనుషుల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. అధికంగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల ఆహారం విషపూరితం అవుతుందని, అందువల్ల రైతులు సమతుల్య ఎరువుల వినియోగం పాటిస్తూ పంట మార్పిడి చేయాలని సూచించారు. ముఖ్యంగా పప్పు దినుసులను పండించాలని సూచించారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి డిఏఓ కె.శివ ప్రసాద్, మాట్లాడుతూ, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేస్తే ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. నత్రజని,భాస్వరం, పొటాష్,ఎరువులను సమతుల్యంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ఎరువుల నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, దశలవారీగా సరఫరా కొనసాగుతుందని తెలిపారు. రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి ఆందోళన చెందవద్దని సూచించారు. ఫర్టిలైజర్ యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, పంటలకు అవసరమైన ఎరువుల మోతాదులను సులభంగా తెలుసుకునే విధానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో భూసారాన్ని కాపాడుకుంటూ సాగు చేయవచ్చని, జీవామృతం, ఘన జీవామృతం వంటి పద్ధతులను వినియోగించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత, దాని ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు వివరించారు. రైతులు ఎల్లప్పుడూ అధికృత డీలర్ల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలకు లోనుకాకూడదని సూచించారు.విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలని తెలిపారు.ఎవరైనా నకిలీ లేదా లూజ్/హెచ్ టీ,కాటన్ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సన్న రకాలలో బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638 దొడ్డ రకాలలో ఎంటీయూ 1010, కేఎన్ఎం 118, ఆర్ఎన్ఆర్ 28361, జేజీఎల్ 24423, వరివిత్తనాలనే సాగు చేయాలని, తద్వారా ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వివరించారు.రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. రైతులు పచ్చి రొట్టె విత్తనాలను గ్రీన్ మాన్యూర్ సీడ్స్ త్వరగా సరఫరా చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు పంట మార్పిడి అవసరాన్ని వివరించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తగిన సలహాలు అందించారు. పంటల దిగుబడులు పెంచేందుకు శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని, మట్టి పరీక్ష వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె. శివ ప్రసాద్, ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శ్రీదేవి, లతీఫ్ పాషా, సిఆర్ఐడిఏ శాస్త్రవేత్తలు డా. గిరిజాదేవి, డా. జి. ప్రతిభ, డా.రవిశంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి, ఏడిఏ,వైద్యనాథ్ ఏ ఓ కొండాపూర్ గణేష్, ఏఈఓ రవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా పట్లోళ్ల మల్లారెడ్డి



**కొండాపూర్ ఏప్రిల్ 29(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల మల్లారెడ్డిని బుధవారం నిర్మల జగ్గారెడ్డిలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు నిర్మల జగ్గారెడ్డిలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ. మండలంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## కల్లకాల్‌లో కబ్జాకు గురైన గట్టు కాలువ

**- కన్నెత్తి చూడని అధికారులు**
**- చెరువులు నాలాలు కబ్జాలు చేస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలి**
**- ప్రభుత్వ భూములకు నెరవేస్తున్న అక్రమార్కులు**



**మనోహరాబాద్ ఏప్రిల్29 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కల్లకాల్ గ్రామంలో కబ్జాకు గురైన గట్టు కాలువ భారీ స్థాయిలో కబ్జాలు జరుగుతున్నప్పటికీ కన్నెత్తి చూడని అధికారులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం గ్రామ ప్రజలు తీవ్రంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎస్బిఐ బ్యాంక్ పరిసరాల నుంచి ప్రారంభమయ్యే ఈ కట్టు కాల్వను గత రెండు సంవత్సరాల నుండి మూడు కిలోమీటర్ల పరిధి విస్తరించి ఉన్నప్పటికీ అనేక ప్రైవేట్ వెంచర్లు ఆక్రమించడంతో కాలువ యొక్క విస్తీర్ణం పూర్తిగా సన్నగిల్లుతో వెడల్పు 33 అడుగులు ఉండాల్సి ఉండగా ప్రస్తుత ప్రాంత పరిధిలో మూడు అడుగుల కారు అంగుళాలు 9 అడుగుల మిగిలినట్లు ఆరోపిస్తున్నారు నీటి ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో వరదల కష్టాలు కాలువ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు బెబ్బెలుతున్నారు ప్రధానంగా గ్రామంలో క్లాసిక్ గార్డెన్ దాబా వెనకాల ఈ అంశం పై గ్రామసభలో తాసిల్దార్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా దంపు యార్డును తొలగించాలని కాలుష్యాన్ని తగ్గించేలా నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు ప్రభుత్వం హైడ్రా ద్వారా అక్రమ కబ్జాలకు గురైన స్థలాలను కాపాడడమే ప్రథమ కర్తవ్యం ఫ్యాక్టరీల సంఖ్య పెద్ద ఎత్తున పెరగడం వలన సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు లేవని విమర్శలు గుప్పిస్తున్నారు

## మాసాయిపేట్ మండలంలో పదిలో 99.03 ఉత్తీర్ణత

**- అద్భుత ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు**
**- టీచర్లకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు**




**మాసాయిపేట్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** మాసాయిపేట్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల సాధించిన ఉత్తీర్ణత 99.03 విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుంది భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు సాధించాలని టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి విద్యార్థులు క్రమశిక్షణతో స్వశక్తితో జిజ్ఞాసతో బంగారు బాటలు వెయ్యాలి.

## కొల్చారం మండల వ్యాప్తంగా 11 పాఠశాలలకు గాను 8 పాఠశాలలు 100కు 100% ఉత్తీర్ణత

**- అభినందనలు తెలిపిన మండల విద్యాధికారి ఉమారాణి**

**కొల్చారం, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** కొల్చారం మండల వ్యాప్తంగా 11 పాఠశాలలకు గాను 237 మంది బాలురు మరియు 337 మంది బాలికలు మొత్తం 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవ్వగా, 232 మంది బాలురు 336 మంది బాలికలు మొత్తం 568 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు. కొల్చారం మండల వ్యాప్తంగా 11 పాఠశాలకు గాను ఎనిమిది పాఠశాలలు 100కు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు.మండలంలో మొదటి ర్యాంకు సాధించిన మహంకాళి స్పందన (576) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట విద్యార్థిని మండల విద్యాధికారి అభినందించారు. అదే విధంగా మండలంలో వంద శాతం ముత్తీరిత సాధించిన ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి ఉమారాణి శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంథని పాఠశాల విద్యార్థుల హవా...



**పెద్ద శంకరంపేట ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్ద శంకరంపేట మంథని పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి హవా కొన సాగించారు.. మంథని పాఠశాలకు చెందిన దూదేకుల సోఫియా 584 మార్కులు. ఎం నిత్యశ్రీ 582 ... సిహెచ్ నిగమ శ్రీ 573.. బి సహస్ర 571.. కే శ్రీజ 571 మార్కులు సాధించి సత్తా చాటారు.. మంథని పాఠశాలలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగనాథ్ రావు తెలిపారు.. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో బాలికల హవా



**పుల్కల్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** పదవ తరగతి ఫలితాల్లో బాలికలు సత్తాచాటారు. బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థి అలీశిభా ఉన్నిసా 566 మార్కులు సాధించి మండల్ టాపర్‌గా నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్కల్ విద్యార్థి కల్లపల్లి సాయి వర్షిత 564 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అత్యధికంగా మోడల్ స్కూల్ విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా మార్కులు సాధించిన వారిలో మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ శ్రీకరి 562, జి నందు 555, పి రాజేశ్వరి 545, శ్రీ వర్షిత 543, కే రాకేష్ 541 ఉన్నారు.పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను మండల విద్యాధికారి శంకర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి అభినందించారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన నంగునూరు మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నంగునూరు, ఏప్రిల్ 29(జనంసాక్షి) :** నంగునూరు మండలంలో బుధవారం రోజు ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది .నంగునూరు మండలంలో 8 ప్రభుత్వ పాఠశాలలు ,మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ మొత్తం విద్యార్థులు 430 బాలురు 193 బాలికలు 237 మొత్తం 430 మంది విద్యార్థులకు బాలురు -192 బాలికలు -236 428 విద్యార్థులు ఉత్తీర్ణులైరి మొత్తం 10 పాఠశాలల్లో 8 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ నర్మెటకు చెందిన విద్యార్థి బి .అమూల్య 587 మార్కులతో మండల్ టాపర్‌గా నిలిచింది. జడ్.పి.హెచ్.ఎస్ రాజగోపాల్పేట కు చెందిన జి సహస్ర 581 మార్కులతో రెండవ స్థానంలో, జడ్.పి.హెచ్.ఎస్ గట్ల మల్యాల కు చెందిన బి అశ్విని 572 మార్కులతో మూడో స్థానంలో నిలవడం జరిగింది.ఈ సందర్భంగా నంగునూరు మండలం 99.53%ఉత్తీర్ణత సాధించడంతో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని , ప్రతి ఒక్కరు కూడా తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి సహకరించాలని అన్నారు.

# పది ఫలితాల్లో మండల టాపర్లుగా రేజింతల్ బాలికలు

### - 7 జిల్లా పరిషత్, కస్తూర్బా గాంధీ గురుకులంలో వంద శాతం ఉత్తీర్ణత







**న్యాల్ కల్, ఎప్రిల్ 29, (జనంసాక్షి) :** విడుదల చేసిన పది ఫలితాల్లో మండలంలో 99.34 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని 8 జిల్లా పరిషత్, ఓ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన 455 గురు విద్యార్థునులకు గాను ఓ విద్యార్థి గైర్హాజరు అవ్వగా, ఇద్దరు విద్యార్థులు అనుత్తీర్ణత అవ్వడంతో మండలంలో 452 విద్యార్థునులు ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాల్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 116 గురు విద్యార్థునులకు గాను 97.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని మిర్జాపూర్ (బి), హద్నూర్, చాల్కి, మెటల్ కుంట, మామిడిగి, రేజింతల్, చీకూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు న్యాల్ కల్ లోని కస్తూర్బా గాంధీ గురుకులంలో శత శాతం ఉత్తీర్ణత సాధించారు.

**575 మార్కులతో సత్తా చాటిన రేజింతల్ బాలికలు....**

రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు, హద్నూర్ పాఠశాలకు చెందిన ఓ బాలిక అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. రేజింతల్ పాఠశాలకు చెందిన బి.పవిత్ర 600 మార్కులకు గాను 575, పాఠశాలకు చెందిన మరో బాలిక ఎం.భార్గవి 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి సత్తా చాటారు. హద్నూర్ పాఠశాలకు చెందిన తారుణ్య 568, మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థునులు 600 మార్కులకు గాను 564, 562, 561, 553, 540, 537 మార్కులు సాధించి మండలంలోని టాపర్లుగా నిలిచారు. మెరుగైన ఫలితాలు సాధించడం, మండల టాపర్లుగా నిలిచిన బాలికలకు మండల విద్యాధికారి మారుతీ రాథోడ్, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోషకులు, పలువురు సర్పంచులు, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## రైతుల అభ్యున్నతికే వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**శివ్వంపేట ఏప్రిల్ 29 (జనంసాక్షి):** శివ్వంపేట మండల పరిధిలోని చండీ గ్రామంలో రామేశ్వరం చండీ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ అలాగే స్థానిక డైరెక్టర్లు అంతి రెడ్డి గారి నర్సారెడ్డి, పుల్లగూర్ల వెంకటరెడ్డిలతో కలిసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. వడ్ల కొనుగోలు తర్వాత డబ్బులు రైతుల ఖాతాలో పడేంతవరకు రైతుల పక్షాన ఉండి రైతు శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ఆ తర్వాత చైర్మన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏ రకం ధాన్యానికి 2389/-, బి రకం ధాన్యానికి 2369/- ధరలు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సౌజన్య నరేష్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు నర్సింగ్ ఆంజనేయులు,సాలెహ అబ్దుల్ లతీఫ్, సందిలా శ్రీనివాస్ గౌడ్,వెన్నెల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, నాయకులు నారా గౌడ్, ముత్యం రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభు, యాదగిరి, మల్లయ్య, రాజయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

### - గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం



**చేర్యాల ఏప్రిల్ 29(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ శివారులో ఎల్లమ్మ గుడి దగ్గర జాతీయ ప్రధాన రహదారిపై మంగళ వారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు. టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతదేహం గుర్తించలేనంతగా చిదికిపోయినట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరగటంతో తెల్లవారు జామున ప్రయాణికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతి చెందిన వ్యక్తిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంది

### - 12వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ షరీఫాబేగం ఖాజా



**చేర్యాల ఏప్రిల్ 29 (జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సహకారంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని చేర్యాల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫాబేగం ఖాజా అన్నారు. బుధవారం చేర్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డులో నాగిల్ల లక్ష్మీ శేఖర్ నూతన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలకు సొంత ఇంటి కాల అందని ద్రాక్షగా మిగిలిందని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లులు రావడానికి సహకరిస్తున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ నియోజకవర్గ ఇంఛార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పార్టీ పెద్దల సహకారంతో చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో 12వ వార్డులో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి, పొతిగంటి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల పరశురాములు, పచ్చి మండ్ల వెంకటయ్య గౌడ్, మాచర్ల వెంకట్, తుమ్మలపల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత మార్కులు సాధించిన గీతా స్కూల్ విద్యార్థులు




**తూప్రాన్ ఏప్రిల్ 29 (జనంసాక్షి):** గీత స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించి జిల్లాలో టాపర్లుగా నిలిచారని గీతా స్కూల్ కరస్పాం డెంట్ రామాంజనేయులు తెలిపారు విద్యార్థులకు అత్యున్నత శిక్షణ బోధన అందించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని వారి కృషి వల్లనే అత్యున్నత మార్కులు వచ్చాయని విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి ఫలితాలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చారు. కొమిడాల సాయిచరణ్ రెడ్డి (575) పి. రాజేష్ (574) జి. శ్రీజ (574) సుధామహి (571) ఏ. చరణ్ని (571) వి.భవ్య (571) బి.వరుణ్ (569) జి. స్ఫూర్తి (568) కే. విఘ్నేశ్ (568)లు అత్యుత్తమ మార్కులు సాధించారు. 106 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు కరె స్పాండెంట్ పి. రామాంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, భరత్, డాక్టర్ మౌనిక ప్రిన్సిపాల్ అరుణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మెదక్ జిల్లా టాపర్‌గా నిలిచిన వేట విద్యార్థి సిద్ధ ప్రణతి రెడ్డి




**పెద్ద శంకరంపేట ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జమ్మికుంట గ్రామానికి చెందిన సాయి ప్రణతి రెడ్డి 587 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచారు.. పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి ప్రణతి విద్యార్థి జిల్లాలో టాపర్ గా నిలిచారు. మల్లే శ్రావణి 568 మార్కులు.. జి నిఖిల్ 51.. బోనాల జస్వంత్ 550 మార్కులు సాధించారు.. జిల్లా టాపర్ గా నిలిచిన విద్యార్థులకు.. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ గౌడ్ భూమేశ్వర్ గౌడ్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు..

## రామచంద్ర పూర్ గ్రామంలో బాల మేళా, గ్రాడ్యుయేషన్ డే

**కోహెడ, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రంలో బాల మేళా, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలతో ఆకట్టుకున్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ-స్కూల్ పూర్తి చేసిన చిన్నారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐసి డిఎస్ సూపర్వైజర్ సాయి భవాని మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. బాలమేళాలో భాగంగా పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ సభ్యులు - అనంత లక్ష్మి, మమత, పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి భవాని, పంచాయతీ కార్యదర్శి రాధ, ఎంఎల్ హెచ్ పి హరీష్, ఏ ఎన్ ఎం స్వరూప, అంగన్‌వాడి టీచర్లు పద్మ, శెట్టి స్వరూప, రమాదేవి, ఆశావర్కర్లు, రిలయన్స్ ఫౌండేషన్ బ్లాక్ కో ఆర్డినేటర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### - అభినందించిన చేర్యాల ఎంఈఓ బైర నరేందర్





**చేర్యాల ఎప్రిల్ 29 (జనంసాక్షి) :** 2025-26 విద్యాసంవత్సరానికి గాను బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో చేర్యాల మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. చేర్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 348 మంది విద్యార్థుల లో బాలురు 186, బాలికలు 162, పరీక్షకు హాజరయ్యారు. ఇందులో బాలురు 182, బాలికలు 160, ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారు మొదటి స్థానంలో ఉన్నత పాఠశాల వేచరేణి బి. సంజన 564, రెండవ స్థానంలో ఉన్నత పాఠశాల వేచరేణి రెండో స్థానం బి. అంజలి 554, మూడో స్థానంలో ఉన్నత పాఠశాల ముస్త్యాల జీ. నందిని 533 సాధించగా బాయ్స్ విభాగంలో ముస్త్యాల మోడల్ స్కూల్ కు చెందిన ఎండి అబ్దుల్ అయాన్ 560 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ చేర్యాలలో జె. రాజసింహ 547, కేజీబీవీ ఎం. శృతి 541, మండలంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినటువంటి పాఠశాలల్లో కడవేరుగు, ముస్త్యాల, నాగపురి, చుంచనకోట, వేచరేణి, గురుజకుంట, దానంపల్లి, వీరన్నపేట, పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట, అర్జున్ పట్ల మోడల్ స్కూల్ ముస్త్యాల , తెలంగాణ సోషల్ వెల్ఫేర్ చేర్యాల పాఠశాలలు ఉత్తీర్ణత సాధించాయి. మండలంలో ఉత్తీర్ణత వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, విద్యార్థులను మండల విద్యాధికారి బి. నరేందర్ అభినందించారు.

# నాగర్‌కర్నూల్‌లో ప్రభుత్వ వైద్యుల సంఘం ఎన్నికలు విజయవంతం

**- జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ రచ్చ రఘు ఘన విజయం**

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 29 (జనంసాక్షి):** జిల్లా అధ్యక్షునిగా 2 సంవత్సరాల పాటు కొనసాగింపు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (టిజి జిడిఏ) గుర్తింపు పొందిన సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన జిల్లా ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నరహరి మార్గదర్శకత్వంలో, జిల్లాస్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. రాజేష్ గౌడ్ సమర్థంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల,ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రిలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిఎస్) మరియు వైద్య విధాన పరిషత్‌కు చెందిన ప్రభుత్వ వైద్యులు కలిపి మొత్తం 70 మంది ఓటర్లలో 60 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 2 ఓట్లు చెల్లనివిగా ప్రకటించబడ్డాయి.

**ఓట్ల ఫలితాలు:**

డాక్టర్ రచ్చ రఘు –31 ఓట్లు, సమీప ప్రత్యర్థి డాక్టర్ శేఖర్–27 ఓట్లు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ మరియు విభాగాధిపతి (హెచ్‌ఓడి) డాక్టర్ రచ్చ రఘు గెలుపొందారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అధికారికంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్. రాజేష్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, నాపై విశ్వాసం ఉంచి అత్యధిక ఓట్లతో గెలిపించిన ప్రతి సహచర వైద్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వ వైద్యుల హక్కులు, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తాను.



జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు. ఈ ఎన్నికలతో జిల్లాలో ప్రభుత్వ వైద్యుల ఐక్యత మరింత బలపడటంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి బలమైన వేదిక ఏర్పడిందని వైద్యులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ డాక్టర్ల జిల్లా అధ్యక్షునిగా రెండు సంవత్సరాలపాటు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని అన్నారు.

# శత శాతం ఉత్తీర్ణత సాధించిన వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**వెల్దుర్తి ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారని వెల్దుర్తి హై స్కూల్ హెచ్ఎం సాంబయ్య అన్నారు. ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుండి 150 మంది విద్యార్థులు హాజరై, అందరూ 150 మంది ఉత్తీర్ణులు కావడం ఎంతో గర్వకారణం. వంద శాతం ఫలితాన్ని సాధించడం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ విజయం విద్యార్థుల కష్టశీతో పాటు, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి సాధించిన గొప్ప ఫలితం. వెల్దుర్తి మండలంలోనే మండల స్థాయి లో 560 మార్కులతో గోటిముకలా అక్షయ మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో 556 మార్కులతో శెట్టి మేఘన రెండవ స్థానంలో, 553 మార్కులతో రాగుల లిప్సిక మూడో స్థానంలో రావడం అలాగే 42మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాలకే ఎంతో గర్వ కారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారు తెలియ జేయడం జరిగింది. ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని ఉపయోగించి విద్యా ర్థులకు సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య గారు ప్రత్యేక శ్రద్ధ చూపించడం వల్లే ఈ విజయ గాథ సాధ్యమైంది. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు అవసరమైన సహకారం అందించి ఈ విజయానికి తోడ్పడ్డారు. ఇప్పటికైనా మండల ప్రజలంతా ఆలోచించి తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలోని చేర్పించాలని ఆయన కోరారు.

## పెద్ద శంకరంపేట మండలంలో పదవ తరగతిలో 95.78 ఉత్తీర్ణత..

**- మూడు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత.. మండల విద్యాధికారి శేఖర్..**

**పెద్ద శంకరంపేట ఏప్రిల్ 29 (జనంసాక్షి) :**
పెద్ద శంకరంపేట మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కలిపి మొత్తం 95.78% ఉత్తీర్ణత సాధించినట్లు పేట మండల విద్యాధికారి వి శేఖర్ బుధవారం తెలిపారు. పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని మోడల్ స్కూల్.. కస్తూర్బా గాంధీ విద్యాలయం. మూసాపేట్ ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 93%. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 90%. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 96%. చిలపల్లి ఉన్నత పాఠశాలలో 82% ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన గురించారు... మోడల్ పాఠశాలలో అత్యధికంగా సాయి చరణ్ 571 మార్కులు .. తనూజ 566 మార్కులు సాధించినట్లు ఆయన వివరించారు... కాగా పెద్ద శంకరంపేట లోని సాయి చైతన్య పాఠశాలలో సిద్ధ ప్రణతి 587 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు.. మంథని పాఠశాల కు చెందిన దూదేకుల సోఫియా 584 మడిపడిగా నిత్యశ్రీ 582. చందుపట్ల నిగమ శ్రీ 573. బి సహస్ర 571. కే శ్రీజ 571 మార్కులు సాధించారు. మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు..

# పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ విద్యార్థులు




**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెంట్ అంతోనీస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు పి.ఇందూజ 592, సయ్యదా సామియా మెహరీన్ 592, అజ్కియా నాజ్నీన్ 590, అఫిఫా మెహివీన్ 585, మీనాసిర్వి 585, బోయినిశృతి 584, చెర్ల శ్రీనిక 583, బొడ్డుల వేదశ్రీ 582, వాణి శ్రీ సత్య 581, తమ్మలి ప్రణవచరణ్ 580, ఎన్.సంజన 580, సైదా ఫైజా ఉన్నిసా 580. 500 మార్కులు ఆపై సాధింనవారు 225 మంది విద్యార్థులు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయం సాధించిన వీరిని సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ.విజయ్ రెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఈ. అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయ బాల రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కి శెట్టి ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు. ఇట్టి ఫలితాలు రావడానికి కారణమైన ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ సలోమోన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## చర్యయాల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**- వంద ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులు**
**- 6 మంది విద్యార్థులకు 580 మార్కులు**
**- హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**



**కంది, ఏప్రిల్ 29 (జనంసాక్షి) :**
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని చర్యాల్ జిల్లా పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా ఆరు మంది విద్యార్థులు 580 మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన జాహ్నవి 586 , శామ్ చ రణ్ 585 , హబీబా 584 , బాలేశ్వర్ 583 , భానుప్రియ 580 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వెంకటరాజయ్య , టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ , పిఆర్టియు కంది మండల అధ్యక్షులు కే రాజు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## కిష్టాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్**



**కొల్చారం, ఏప్రిల్ 29, (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్నీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ గ్రామ సర్పంచ్ స్వప్న ఊశయ్య లతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాలను సకాలంలో సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. టార్పలిండ్లు అందుబాటులో ఉంచుకొని వర్షాల నుండి వరి ధాన్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. రైతులు క్యూ పద్ధతిలో కొనుగోలు కేంద్ర సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ నవీన్ ,కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, వార్డు సభ్యులు వెంబడి మల్లేశం, మల్కా ప్రవీణ్, శేఖర్, శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ భాస్కర్ నవీన్ సిబ్బంది యాదగిరి రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు**




**రేగోడ్,ఏప్రిల్ 29 (జనంసాక్షి):** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మెదక్ జిల్లా రేగోడు తెలంగాణ మోడల్ స్కూల్ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో మొత్తంగా 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 188 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ గురునాథ్ బుధవారం విలేకరులతో వెల్లడించారు. మోడల్ స్కూల్ విద్యార్థి ఎం. కీర్తన 576 మార్కులు సాధించి మండల మొదటి టాపర్ గా నిలిచారు. తూర్పు హర్షవర్ధని 567 మార్కులు సాధించి మండల రెండవ టాపర్ గా తన సత్తా చాటుకున్నారు. నిక్షిత 561 మార్కులు సాధించి మూడవ టాపర్ గా నిలిచారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్లుగా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని లను ఎంఈఓ గురునాథ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయ బృందం, ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

## పదో తరగతి ఫలితాల వేళ పిల్లలకు అండగా నిలవండి

**- సంగారెడ్డి రూరల్ యస్ఐ మధుసూదన్ రెడ్డి**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 29 (జనంసాక్షి) :** పదో తరగతి ఫలితాలు విడుదలవుతున్న తరుణంలో, విద్యార్థుల తల్లిదండ్రులు అత్యంత సంయమనంతో వ్యవహరించాలని బుధవారం సంగారెడ్డి రూరల్ యస్ ఐ మధుసూదన్ రెడ్డి కోరారు. ఫలితం ఏదైనా సరే, పిల్లలను ప్రేమతో అక్కున చేర్చుకోవాలని, మార్కులు తక్కువ వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యారని వారిని దండించడం, నిందించడం వంటివి చేయవద్దని తెలిపినారు. ఫలితాల ప్రభావంతో పిల్లలు ఎలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోకుండా కుటుంబ సభ్యులు అండగా ఉండాలని, ఎప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తోర్పడలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి, తమ లక్ష్యాల దిశగా ముందడుగు వేయాలని యస్ ఐ ఆకాంక్షించారు.

# కిష్టాపూర్ గ్రామంలో రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**



**కొల్చారం, ఏప్రిల్ 29,(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం నిర్వహిస్తున్న రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమని కూల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ విశ్వావిద్యాలయానికి చెందిన రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న , ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్, రైతులు, మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కీర్తన, వెటర్నరీ డాక్టర్.ప్రియాంక, మండల వ్యవసాయ అధికారిశ్వేత కుమారి, తదితరులు పాల్గొన్నారు.